


(సూరయ్య అటూ యిటూ పచార్లు చేస్తూంటాడు. నలభై యేండ్ల మనిషి. బిళ్ళగోచీ పోసి కట్టిన ధోవతి, చొక్కా, పురాతనపు కళ్ళద్దాలు.)

సూ:— ప్రతిదీ యింతే! పెట్టిన వస్తువు పెట్టిన చోట ఉండదు. ఛీ! వెధవ కొంప. (కొంచెం ఆగి) అమ్మాయీ!... అరుణా! యిలా రా ఒకసారి.

(అతని భార్య శాంతమ్మ ప్రవేశం)

శాం:— ఎందుకండీ అరుణను పిల్చారు. యింట్లో లేదు. యిప్పుడే బడికి వెళ్ళింది.

సూ: నా డైరీ బుక్కు ఏమైంది?

శాం:— ఏముందో ఎవరికి తెలుసు. అలవాటుగా మనకు ఒకచోట పెట్టడం, మరో చోట వెదకడం.

సూ: ఈ నీతులు చెప్పటానికా వచ్చావ్. వెళ్ళు వెళ్ళు, నా యేడుపేదో నే యేడ్చుకుంటాగాని.

శాం: అంత విసుగెందుకు? ఉన్న మాటంటే ఉలుకెక్కువట. జ్ఞాపకం తెచ్చుకుని ఎక్కడ పెట్టారో అక్కడ వెదకండి.

సూ: ఇక చాలుగానీ వెళ్ళు.

శాం: అయినా యింత మతిమరపయితే ఎలా వీడుస్తుంది?

సూ: మతిమరుపు లేదు. ఏమీ లేదు. నువ్వట్టే వాగకు... ఆఫీసుకు టయిమయింది... ఎలా ఏడ్చేది,

శాం: పోనీ, ఆఫీసునుంచి వచ్చి వెతుక్కో కూడదటండీ! మరీ చాదస్తం గాక పోతేను... ఏమండీ! నరసయ్యగారికి ఉత్తరం వ్రాశారా?

సూ: ఇప్పుడా నరసయ్యగారిఉత్తరానికేంతొందర, తుమ్ముంటే సంధ్య మంత్రం అన్నాట్ట.

శాం: అదేమిటండీ అలా అంటారు. ఈడు వచ్చిన పిల్లను యింట్లో పెట్టుకుని ఎంత కాలం ఆగగలం. లోకుల నోళ్ళు ఎంతకాలం మూయగలం?

సూ: మూయకపోతే తెరుచుకునే ఉండనును. హా! లోకులట. లోకులు!

శాం: ఈడువచ్చిన పిల్లకు చదువు చెప్పిస్తున్నందుకే యిరుగు పొరుగువారు, బంధువులు గుసగుసలాడుతున్నారే! ఇక వివాహం కూడా చెయ్యకుండా అట్టే పెడితే మరింత...

సూ: అనుకోనీ, ఎవరి కష్టసుఖాలు వాళ్ళవి. ఎవరి యింట్లో వ్యవహారాలు వాళ్ళు చూచుకోక... గుసగుసలాడుతున్నారట, గుసగుసలు.

శాం: నా నోరంటే కట్టేయగలరు గాని, బయట వాళ్ళను ఎలా ఆపగలరు. నరసయ్య ఏదో సంబంధం ఉంది, కనుక్కుంటానని చెప్పాడు గదండీ! ఆ విషయం మళ్ళీ ఒక మాటు హెచ్చరిస్తూ ఉత్తరం ముక్క వ్రాయండి.

సూ: ఇప్పుడు సంబంధం కుదిరిందే అనుకో. ఏం పెట్టి చెయ్యాలి పెళ్ళి. ఏ నెల దా నెల జీతం యింటి ఖర్చులకే చాలడం లేదాయె. అప్పు తెస్తే తీర్చే మార్గం లేదు...

శాం: అలాగని పిల్ల పెళ్ళి చెయ్యడం మానేస్తారా?

## పాత్రలు:

1. సూరయ్య
2. శాంతమ్మ, సూరయ్య భార్య
3. అరుణ, సూరయ్య కూతురు
4. నరసయ్య, సూరయ్య మిత్రుడు
5. సత్యం }
6. శంకరం } కన్యాశ్రేయకులు

సూ: అయ్యో! మానేస్తే ఎలా? సంఘం నవ్వదూ సంఘం... ఈ సంఘాని క్కూడా ఒక డజనుమంది ఆడపిల్లలుండి, అంత మందికీ పెళ్ళి చేయలేని స్థితిలో ఉండి, దిగులుతో అల్లాడి పోతేగాని సంఘం నవ్వే క్రూరమైన నవ్వు, వేలెత్తి చూపే స్వభావం మటుమాయం గావు.

శాం: అదేమిటండీ! ఉన్నట్టుండి భావ కవిత్వంలోకి దిగారు.

సూ: హు! కవిత్వం! భావం!! మతి కూడా చెడిపోవచ్చు. నావంటి సామాన్య కుటుంబికుడు. ఈ వాతావరణంలో జీవితం గడిపాలంటే, దేహత్యాగమో, లేక సర్వసంగ పరిత్యాగమో తథ్యం.

శాం: అదేమిటండీ! అంతలోకే అలా నీళ్ళుగారి పోతారు. మనకున్న ఒక్క కూతుర్ని గురించే యిలా బాధపడుతుంటే ఎలా. మా పెద్దనాన్న చూడండి. అయిదుగురు కూతుళ్ళ పెళ్ళిళ్ళు చేశాడు అంత లేమిలో కూడా. ఆరవ పిల్ల పెళ్ళి చెయ్యటానికి సిద్ధంగా ఉన్నాడు.

సూ: అందుకే నెత్తిన గుడ్డ వేసుకుని పోవటానికి గూడా సిద్ధంగా ఉన్నాడు.

శాం: అయితే మీ రనేది డబ్బు ఖర్చు గాకుండా పెళ్ళిళ్ళు చేయా లంటారా.

సూ: ఓసి చవటా అది కాదు. ఆడపిల్లల్ని కన్నంత బుద్ధి తక్కువ యింకోటి లేదు.

శాం: బాగానే ఉంది వరస. ఈ పసలేని మాటలకేం గాని ఎక్కడైనా చూడండి సంబంధం. వచ్చే జ్యేష్ఠ మాసంలో చేద్దాం.

సూ: ముందు కట్నం డబ్బన్నా పోగేసుకోనీ! ఆ తర్వాత వెదకడం మొదలు పెట్టవచ్చు. వరుళ్ళకేం తక్కువ కరుళ్ళలాగ వచ్చి పడతారు, డబ్బుతో దాహం తీరిస్తే సరి.


శాం: ఏ అప్పో సప్పో చేసి అయిందనిపిస్తే బాగుంటుంది గాని, ఎప్పుడో డబ్బు పోగు కావాలి, అప్పటి దాకా చెయ్యనంటే ఎలాగండీ!

సూ: మరి నన్నేం చెయ్యమంటావ్. కనీసం మూడు వేలన్నా చేతో పట్టుకుంటేగాని పని జరగదు. మూడు వేలు కాదు గదా మూడుకాన్లు కూడా లేవు ప్రస్తుతం. అలాంటప్పుడు ముందుగా సంబంధం చూచి ఏం లాభం.

శాం: లాభం లేదు. లోకంలో ఎవరేనా యింకెవరయినా చేశారా ఆడపిల్లల పెళ్ళి. ఏదో ఒక విధంగా అయిం దనిపించాలిగాని.

సూ: ఏదో విధంగా అంటావ్. ఏ విధంగా చెయ్యాలి. ఆ విధమే నాకు తోచటం లేదు.

శాం: అయితే ఇంకేం. అమ్మాయిని మగరాయుడులాగ పెంచి ఉద్యోగం చేయించండి. దాని దారిన అది పోతుంది. అప్పుడు డబ్బు ఖర్చు లేకుండా హాయిగా ...(ఏడుపు)



# ఏకాగ్రత

ఫొటో :
శ్రీ పి. గురుమూర్తి

సూ: దిగింది పెద్దమ్మ. నాకు తెలుసు. నెత్తి మీదే ఉంటుంది నీళ్ళ కుండ లని.

కాం: నలుగురిలో పరువుగా తలెత్తుకు తిరగకుండా చెయ్యండి, ఇప్పటికే ఇంత అల్లరి అవుతోంది మన సంసారం...

సూ: ఇదంతా నా వల్లనే నంటావా?

కాం: ముమ్మాటికి మీ వల్లనే.

సూ: ఆ! ఎంత మాటన్నావ్!

కాం: మీ చాదస్తపు యింట్లోపల కదూ యిన్నాళ్ళూ పిల్లకు పెళ్ళి కాలేదు. ఏం. ఉన్న మాటంటే ఇంత కోపమెందుకు?

సూ: కోపమూ, నీ బొంద...

(ఇంతలో ఒక క్రొత్త వ్యక్తి — యువకుడు, లోపలి, లాల్చీ, కాళ్ళకు జోడు, పలచని జుట్టు — ప్రవేశం.)

యువ: ఏమండీ! సూరయ్యగారి యిల్లు యిదేనా?

సూ: ఇంటో దాకా వచ్చి 'సూరయ్యగారి యిల్లు యిదేనా' అని అడుగుతా వేమిటి, నువ్వెవరు?

యువ: (కొంచెం తెలిసి) యిది కాదండీ సూరయ్యగారిల్లు.

సూ: మీ కేమయినా కొంచెం మతి చెడిందా! ఇదే ఆ సూరయ్యగారిల్లు. ఆ సూరయ్యనూ నేనే.

యు: మీ రేదో కొంచెం కోపంగా ఉన్నట్టున్నారు.

సూ: కోపమూ, నా శార్ధమూ. అయినా ఆ సరా సుర్కి అంతా నీ కెందుకు. నీ పనేదో చెప్పక?

# డాక్టరు శ్రీ కె. రామమోహనరావు

కాం: అదేమిటండీ! యింటికొచ్చిన మనిషితో అలాగేనా మాట్లాడేది?

సూ: నిన్నెవడూ చెప్పమనలేదు. పో అవతలికి.

కాం: అఘోరించినట్టే ఉంది. దానికి దాను మరీ పాపమంతుడై పోతున్నారు. (పోతుంది)

యువ: చెప్పండి...

సూ: ఏమిటండీ! ఉద్యోగం కోసమా. ఆ విషయ్య నాకెప్పుడో తెలుసు. నీ ముఖం చూడగానే అను కున్నాను. ఇప్పుడు కాళీలేవీ లేవు.

యు: అది కాదండీ.

సూ: నాకు తెలుసండీ! యిక్కడేం తేరగా పోసి కూర్చోలా ఉద్యోగాలు. అడ్డమైన వాడల్లా వచ్చేసి ఉద్యోగం యిప్పిస్తారా అని పీడించడమూ వాళ్ళ కోసం నోమ్ము దాచిపెట్టినట్టు.

యు: మీరు పొరబడుతున్నారు.

సూ: ఎవరూ నేనా పొరబడేది. నాకు తెలుసు నాయనా, తెలుసు. ఉద్యోగం యిస్తే మంచివాణ్ణి లేకపోతే చెడ్డవాణ్ణి.

యు: అనవసరంగా మాట్లాడకండి. నేను ఉద్యోగంకోసం రాలేదు.

సూ: ఏం! యివ్వనన్నాననా. మరయితే ఎందుకొచ్చావ్, నన్ను చూసిపోవటానికా!

యు: మీరు కొంచెం శాంతంగా వుంటే చెబు తాను.

సూ: శాంతమా! సరే. ఏమనేమిటో చెబుతా.

యు: నేను...

సూ: అయ్యో రామ! అలా నీళ్ళు నములుతావేంటి.

యు: మీ అమ్మాయిని...

సూ: ఏమిటీ! మా అమ్మాయిని; చెప్పు ప్రేమించావా?

యు: కాదు. వివాహం...

సూ: అరె పిడుగా! యిదేం వివాహాలు చేయించే 'సంఘం' అనుకున్నావా! ఛీ! పో అవతలకు.

(అతని భార్య ప్రవేశించి)

శాం: ఏమిటండీ వెళ్ళి పొమ్మంటున్నారేమిటి?

సూ: వెళ్ళి పొమ్మనక వుండమన్నావా? వుండవయ్యా వుండు. ఇక్కడే కాపురం వుండు మాకు తోడుగా.

యు: సూరయ్యగారూ! మీ రింత వింత మనుష్యులనుకో లేదు. చెప్పేమాట నోట్లో వుండగానే, వాటిని అందుకుని యింత రభస చేస్తున్నారే. అసలు సంగతి వినకుండా...

సూ: అది! యిందాకటి నుంచి వడ్డీ అయింది. ఇప్పుడు అసలుందన్నమాట.

యు: ఛీ! ఛీ! ఒక మంచి లేదు. మర్యాద లేదు. ఈ సంగతి తెలిసుంటే అసలొచ్చేవాణ్నే కాను.

శాం: ఆయన మాటలకేంగాని నాయనా, నీ వెందుకొచ్చావో, ఆ పనేమిటో నిదానంగా చెప్పు.

యు: ఇందాకటినుంచి నిదానంగా కాక, పెద గొం గడబిడగా మీకుమల్లే అరుస్తున్నానటమ్మా? పోనీలే, పెద వాళ్ళు గదా అని ఎన్ని మాటలన్నా పడి, ఊరుకుంటూంటే.

శాం: అసలు ఎవరబ్బాయీ నువ్వు.

యు: అదికూడా ఎందుకు. చెప్పుకుంటే పరువు తక్కువ.

సూ: అంత పరువు తక్కువైన వాడివి ఇక్కడ కెందుకొచ్చావ్?

యు: నీ ముఖం ఎలావుందో చూద్దామని.

సూ: ఆ! ఆ! ఊరుకుండేకొద్దీ మరీ మితిమీరి పోతున్నావే! (కూర్చున్న చోటునుంచి లేస్తాడు)

యు: ఏం! మీదికొస్తున్నావ్! కొడతావా?

శాం: అయ్యో! అయ్యో! అదేమిటండీ, మీరు కూడా అలా తొందరపడతారు. నీకేం పనిలేకపోతే వెళ్ళు నాయనా.

యు: వెళ్ళక యిక్కడేం కాపురం చేయరులే! (వెళ్ళబోతాడు)

(నరసయ్య అతనికి ఎదురై)

నర: ఏమోయ్! సత్యం, అంత కంగారుగా అలా వెళ్ళి పోతున్నావేం!

సూ: శాం: ఓహో! నరసయ్యగారా! రండి, రండి. మీ రెప్పుడు రావటం.

నర: చాలా సేపయింది ఊళ్ళోకొచ్చి. యితన్నిలా మీ యింటికి పంపించి, నేను బజారు పనులు చూచుకుని వస్తున్నాను. రావోయ్! సత్యం.

స: హాఁ! నేనా. ప్రాణంపోతే మళ్ళీ అడుగు పెడతానా?

నర: ఏం జరిగిందేమిటోయ్.

సూ: ఆ అబ్బాయి ఎవరండీ, నరసయ్యగారూ!

నర: అతనా. అంతా సల్లగావుంటే మీ కాబోయే అల్లుడు.

సూ: శాం: (నివ్వెరపోతారు)

సత్యం: అల్లుడు లేదు గిల్లుడు లేదు నేను వెళ్తున్నాను. మీరు తర్వాత రండి.

నర: తొందరపడకు సత్యం. ముందు లోపలకురా! (చెయ్యిపట్టుకు తీసుకువచ్చి కూర్చోపెడతాడు) యితను మనవాళ్ళ అబ్బాయేనండీ సూరయ్యగారూ. మొన్న మీతో చెప్పి వెళ్ళిన తర్వాత వాకబుచేయగా యితని సంగతి తెలిసింది. మన వెంకట్రామయ్యగారి బావమరిది కుమారుడే.

సూ: (కళ్ళు యింతవి చేసుకుని) అలాగా!

న: బి. ఏ. పోయింది పాపం. వచ్చే సంవత్సరం పూర్తి చేసుకుంటాడు. మీ కుటుంబ స్థితి గతులన్నీ చెప్పినమీదట, ఉన్నత ఆశయాలు గల యువకుడవటం చేతను, యిలాంటి మధ్యతరగతి కుటుంబాలను కాపాడాలి అనే దృష్టి గలవాడవడంచేతను, మన సంబంధం వినగానే తనంతట తనే పిల్లను చూచుకోడానికని ఇలా వచ్చాడు.

శాం: అయ్యో మా ఖర్మం కాలా!

నర: నేనొచ్చేటప్పటికేం జరిగిందండీ సూరయ్య గారూ. అదేమిటలా ఖిన్నులయి వున్నారేం.

సూ: ఏం చెప్పమంటారు నరసయ్యగారూ. తెలివి తక్కువ, తొందరపాటు యింతపని చేశాయి.

స: హాఁ! తొందరపాటేం పాపం. నోటికొచ్చిందల్లా నాగేశాక యిప్పుడు తొందరపాటు, తెలివి తక్కువాను.

సూ: అవును నాయనా, నిజమే. యిప్పుడెన్ననుకుని యేం లాభం?

నర: అయిపోయిందానికి విచారించకండి సూరయ్య గారూ! పొరపాటుకు ఎవరేం చేస్తారు?

సూ: మనసు చికాకుగా వుండి, అంతకు ముందే అరుణ వివాహం విషయం మాట్లాడుకుంటున్నాము. కనీసం మూడు వేలయినా లేకపోతే ఎలా చేయడం అని ఆలోచనా చేసుకుంటూ బాధపడుతుండగా యితను వచ్చాడు...

శా: ఉద్యోగంకోసం వచ్చాడేమోననినా మాటలూ అన్నారు. పాపం ఆయన అక్కడికీ ఎంతో ఓర్పు పట్టారు... అయితేనేం...

నర: పొరపాటు ఎవరికైనా సహజం. దానికేమిటి లెండి. అబ్బాయ్ సత్యం! నువ్వేమీ మనస్సులో పెట్టుకోకుండా శుభ్రంగా మామూలు మనిషివిగా.

సత్యం: నేను వీళ్ళతో మాట్లాడనండీ!

నర: పోనీ వాళ్ళమ్మాయి అరుణతో మాట్లాడు.

(సత్యం తప్ప అంతా నవ్వులు)

స: అంత కావాలంటే మా అమ్మా నాన్నను పంపిస్తాను. వాళ్ళే పిల్లను చూసుకొస్తారు.

సూ: ఆఁ! ఆఁ! అదేమిటి బాబూ. ఏదో వచ్చావుగా. ఆ పిల్లను కాస్త చూసుకుపోదూ. (కంగారుగా) ఏమేవ్! కాళ్ళకు నీళ్ళిచ్చి, కాఫీపెట్టి తీసుకురా.

## అంతా అబద్ధమే

భార్యాభర్తా సరదాగా వెడుతుండగా ఒకచోట 'వెయ్యింగ్ మెషీన్' కనిపించింది. భర్త తూకం వేసుకున్నాడు—అతని తూనిక తెలిపే కార్డు తీసుకొని భార్య చదివింది:

"నీవు నాయకుడివి అవుతావు. చాలా ధైర్యశాలివి, పట్టుదల కలవాడివి—నీవంటే, ఆడవాళ్ళకు చాలా యిష్టం—"

ఈ మాటలు చెప్తూ తూనిక చూచి అన్నదావిడ:

"ఇంతే కాదు, తూకం కూడా తప్పుగా చెప్పింది దీనిలో."

స: (నవ్వి) ఇప్పుడా. కాళ్ళకు నీళ్ళు.

నర: నవ్వకోయ్! రేపు నువ్వు ఆ స్థితిలో వుంటే నీకూ తెలుస్తుంది.

స: ఏ స్థితిలో.

నర: వెంటవెంటనే నలుగురు ఆడపిల్లలు కలిగి పెళ్ళికి ఎదిగొస్తే అప్పుడు.

స: ప్రతి వ్యక్తీ కోరే ఆనందమే అదిగా!

సూ: నీ ఆనందం బండలుగానూ. ఈ ఆడ సంతానం పగవాడికి కూడా వద్దు.

స: మీరు కూడా అలా అంటారేమండీ! స్త్రీ లేనిదే అసలు సృష్టి ఏముందండీ?

శాం: మంచి ముక్క అన్నావు నాయనా.

(లోపలికి వెళ్ళింది)

నర: ఇక పెళ్ళిచూపులు కానివ్వండి. ఏదీ మన అరుణ.

సూ: స్కూలుకువెళ్ళింది. వచ్చేవేళయింది.

స: ఏం చదువుతోందండి.

సూ: ఫిఫ్తు ఫారం చదువుతున్నది. ఏదో లే యింటి దగ్గర ఖాళీగావుండటం దేనికని బడికి పంపుతున్నాము. మీకు యిష్టంలేకపోతే పెండ్లి అవగానే మాన్పించవచ్చు.

స: అక్కర్లేదు. దానికేముందండీ. తెలుసుకుందామని అడిగాను. ఆ, సంగీతంలో ఏమయినా ప్రవేశం ఉన్నదా?

(మిగతా 64 వ పేజీలో)

(14 వ పేజీ తరువాయి)

సూ: ఏదో కొద్దిగా.

నర: ఆమాత్రం చాల్లెండి.

స: ఇంటిపనులన్నీ చేసుకోగలదా?

(శాంతమ్మ ముగ్గురికీ కాఫీ తీసుకువచ్చి యిస్తుంది.)

శాం: దానిపనిలో వంకపెట్టటానికి బ్రహ్మతరం కూడా కాదు. కట్టుకున్నచీర మాయకుండా ఏభై మందికి భోజనంవడ్డిస్తే మొన్న మాతమ్ముడుకొడుకు వడుగులో అంతా ఆశ్చర్యపోయారు ఆపిందిక, నేర్పు చూసి.

సూ: ప్రతిదీ ఎంతో శుభ్రంగా చేస్తుంది. ఉన్న దాంట్లోనే పొదుపుగా శుభ్రంగా వుంచుతుంది.

నర: ఇక పిల్లలో ఏమీ లోపంలేదులే సత్యం. ఏదో మంచిరోజుచూసి తాంబూలాలు పుచ్చుకుంటే చాలు. వేస్తేసరి.

సూ: అంతే, అంతే!

స: నా ఉద్దేశ్యమూ అదేనండి. మీరూ అంత ఖర్చుపెట్టే స్థితిలో వాళ్ళు కారుకనుక అయిందంటే అయిందనిపించేస్తే సరిపోతుంది. అనవసరంగా బడాయి లకు పోయి అప్పులపాలయితే ఏంలాభం.

## అడగవలసిన ప్రశ్న

“క్షమించండి శాస్త్ర కాలాతీత మయింది. అయినా, నే చెప్పవలసిన వెన్నో మిగిలి పోయాయి. మీ రేమైనా ప్రశ్నలు వేస్తే సమాధానం ద్వారా మిగతావి తెలియజేసు కుంటాను” అని ఉన్న వాళ్ళను రెండు గంటలు విసిగించిన ఉపన్యాసకుడు అన్నాడు.

“టైము ఎంతయిందండి?” అని మొట్టమొదటి ప్రశ్న ఎవరో వేశారు.

నర: చూచారా సూరయ్యగారూ. మీఅల్లుడెంత కష్టసుఖాలెరిగిన మనిషో! ఈ రోజులలో యిలాంటి వాళ్ళు చాలా అరుదు.

సూ: అవునవును.

శాం: ఎంతసేపూ నెత్తినెక్కి పిండికొట్టేవాళ్ళే గాని ఈ కాలంలో నిజంగా యిలాంటివాళ్ళు అసలు లేరనే చెప్పాలి.

నర: ఏమండీ! అమ్మాయి యింకారాలేదు. మాకు మళ్ళీ రైలువేళ మించిపోతుంది.

స: నిజమే. కొంచెం త్వరపడాలి.

సూ: ఎవరితోనన్నాస్కూలుకు కబురుచేద్దామన్నా ఎవరూ ఇంట్లో లేరు.

శాం: పోనీ మీరే వెళ్ళి పిల్చుకురాకూడదూ.

సూ: అదే చూస్తున్నా.

(అరుణ, ఆమె వెనుక ఒక యువకుడు ప్రవేశం)

శాం: అదుగో అమ్మాయి రానేవచ్చింది. వేయేళ్ళు ఆయుస్సు.

సూ: ఆ వెనకా లబ్బా యెవరు?

(అరుణ అక్కడున్న క్రొత్త మొగాలకేసి భయంతో చూస్తూంటుంది. సత్యం కూడా ఆమె ముఖంలోకి చూస్తాడు.)

నర: చూశావుటోయ్ పిల్లను.

(అరుణ చకిత అవుతుంది.)

స: చూశాను కాని...ఆ వెనకత నెవరా అని.

నర: ఎవరో స్నేహితుడై ఉంటాడులే.

సూ: అత నెవరు అరుణా? అడుగుతుంటే చెప్పవేం?

అ: (కంగారుగా) వీ ళ్ళంతా ఎవరు నాన్నా?

నర: న న్నెరగవుటమ్మా! నరసయ్యను కదూ. యితను నీ కాబోయే భర్త. నిన్ను చూచేందుకని వచ్చేరు.

అ: క... ట్నం... ఎంత?

సూ: కట్నాలు, కానుకల సంగతి నీ కెందుకే. అవన్నీ మేము చూచుకుంటాము.

అ: అదికాద. నాన్నా!

సూ: ఏమిటే నీసందేహం.

నర: చెప్పమ్మా! భయంలేదు చెప్పు.

శాం: చెప్పటాని కేముంది. వాళ్ళ నాన్నకు పట్టిన ఆలోచనే దానికీను. డబ్బు ఖర్చవుతుందని.

సూ: ఇంతవున్నది యిన్ని అంటున్నా, నువ్వు మాట్లాడవేం?

అ: నిరసంగా ఈయన... శంకర్... నా...

శంకరం: జరిగిన సంగతి చెప్పడానికి కలా భయ పడతా రెందుకూ?

సూ: ఏంజరిగింది, చెప్పండి.

అరు: రోజూ మనయింట్లో...అమ్మా నువ్వు... నావిషయంలో పడుతున్న ఘర్షణ... తెంపులేని ఆలో చన, ఆర్థికబాధ... యివన్నీ మాసంఘమమ్మగారితో చెప్పాను.

సూ: ఊ! చెప్పే!

అరు: ఆమె అంతా విచారించి ఆనబంధువైన ఈయనను మీతో మాట్లాడటానికి పంపించారు. వరకట్నాలంటే ఈయనకు గిట్టదు... పాళ...

సూ: చాల్లే ఆపు.

శాం: ఇంట్లో ఎన్నెన్నో అనుకుంటాము. అవన్నీ పట్టుకుని వీధి కెక్కుతారటే.

అరు: ఇందులో తప్పేముందమ్మా!

శాం: తప్పేమీ లేదూ! అయ్యో! అయ్యో!

స: ఇక మేము వెళ్ళివస్తామండీ! (లేస్తాడు.)

సూ: ఆ! ఆ! అదేమిటి. ఏదో సర్ది చెబుతాంగా, ఆగునాయనా ఆగు...

స: అబ్బే! యింక నే నెందుకండీ?

*శంక:* మీ కందరకూ కష్టం కల్గించినందుకు నేను చాల బాధపడుతున్నాను. తల్లిదండ్రులకు యిష్టం లేకుండా నేను మాత్రం ఎలా వివాహం చేసుకుంటాను గనక, నే వెళ్తున్నాను. వస్తాను అరుణా. (వెళ్ళి పోతాడు.)

సూ: (అరుణతో) ఇటువంటి పనులు ఇం కెప్పుడూ చేయక. (సత్యంవైపు తిరిగి) రండి బాబూ యిలా కూర్చోండి.

స: అబ్బే! నే వెళ్తొస్తాను. నరసయ్యగారూ, మీరు వస్తారా, కాసే పుంటారా.

నర: నేనుమటు కెందుకు, నేనూ వస్తాను పద.

సూ: అదేమిటండీ! నరసయ్యగారూ, మీరు కూడా...

స: మరి నన్నేం చెయ్యమంటారు.

(సత్యం, నరసయ్య నిష్క్రమిస్తారు.)

శాం: మన ఖర్మ సరిగ్గా వుంటేయిలాంటి వెందుకు జరుగుతై. పోనీ, వెళ్ళి ఆ శంకర్ కాళ్ళన్నా పట్టు కోండి.

సూ: ఇంకా మనమొహం చూస్తాడా. ఏమో నాకు నమ్మకం లేదు.

శాం: ఇదంతా మన తొందరపాటువల్ల జరి గింది.

సూ: తొందరపాటువల్ల కాదు. గ్రహపాటువల్ల. ఏది ఇంతకూ, నా డైరీ బుక్కు. ఏదో అందులో వ్రాయా లిదంతా.

శాం: ఆఘోరించినట్లే ఉంది లే యిక పదండి.

(తెర)

Edited, Printed and Published by NARLA VENKATESWARA RAO at the "Indian Express" Press, Old Madras Club Compound "Clubhouse," Mount Road, Madras